


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 22 జూలై 2025

పేజీలు - 08


## ఫిర్యాదుదారులకు..

# పరిష్కారం



### ఇన్‌చార్జి కలెక్టర్ అధితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు పరిశీలిస్తే..ఎర్రగుంట్ల మండలం ప్రకాష్ నగర్ కు చెందిన మేరీ సుజిత తమ పిల్లలు ఆర్టిఈ ఆక్ట్ కింద ఆన్లైన్లో విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నందువలన తల్లికి వందనం నగదు జమకాలేదని, మా అర్జీని పరిశీలించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని సోమవారం పిజిఆర్ఎస్ నందు అర్జీ సమర్పించారు. ఉకాయిపల్లి గ్రామానికి చెందిన శమీర్ భాష మా గ్రామంలో 29 సెంట్లు భూమి ..మిగతా 2పేజీలో

# సమ్మెను విరమించండి

### కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మీ శ్రమను గుర్తించింది. సమ్మెను విరమించండి,గౌరవ వేతనం పెంపు అనంతరం మున్సిపల్ వర్కర్లకు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పలు డిమాండ్లను నెరవేర్చవలసిందిగా కోరుతూ సమ్మెలో ఉన్న మునిసిపల్ నాన్ పీహెచ్ పొరుగు సేవల సిబ్బందికి తాము ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని వారి ఆవేదనను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం ప్రతి కేటగిరీ లోని నాన్ పిహెచ్ పొరుగు సేవల సిబ్బందిని వారి పై కేటగిరీలో ఉన్న గౌరవ వేతన స్థాయికి ఉన్నతీకరిస్తూ కేటగిరి I మరియు II లో ఉన్న సిబ్బందికి రూ. 3,000/- చొప్పున ..మిగతా 2వపేజీలో

## అభివృద్ధి బాటలో...

# ఆంధ్ర రాష్ట్రం

**పులివెందుల మేజర్ న్యూస్**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలోని ఎర్రగుడిపల్లెలో పర్యటించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందిస్తున్న అభివృద్ధి., ప్రజా సమస్యలను, అందుతున్న పథకాలను పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్



ప్రతి ఇంటికి సంక్షేమం - ప్రతి ముఖంలో చిరునవ్వే చంద్రన్న ఆశయం..

సుభిక్షమైన పాలన వైపే మా ప్రతి అడుగు.

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

2లో



# మరో అయేషా మీరాలా..

# వైష్ణవీ

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

18 ఏళ్ల కిందట రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడ సమీపంలో బీఫార్మశీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య ఇప్పటికీ చాలా మందికి గుర్తుండే ఉంటుంది. ఆ హత్య హంతకుల ఆచూకీ ఇప్పటికీ సమాజానికి తెలియలేదు. ఇక తెలియకపోవచ్చు. ఎందుకంటే.. ఈ కేసులో అసలు దోషుల ఆధారాలు సీబీఐకే దొరకలేదని జనం భావిస్తున్నారు. సరిగ్గా ఎనిమిది రోజుల కిందట గండికోటలో ఇంటర్మీడియట్ విద్యార్థిని వైష్ణవీ హత్య కేసు దర్యాప్తు ఇదే రీతిలో సాగుతోంది. పోలీసులకు ఆధారాలు దొరికినట్టే దొరికి మాయం అవుతున్నాయి. ఇప్పటివరకు దొరికిన ఆధారలన్నీ పగలబడి నవ్వుతున్నాయి. ఈ హత్య కేసులో కొన్ని కీలక ఆధారాలు.. ఈ ఎపిసోడ్ లో ట్విస్ట్ మీద ట్విస్ట్.. సస్పెన్స్ థ్రిల్లర్ ను తలిపిస్తున్నాయి. ఒక సీనియర్ జర్నలిస్టు మిత్రుడు చెబుతున్నట్లు ఈ మర్డర్ దృశ్యం-3 కథగా మారిపోయింది. పోలీసులకు ఒక ఆధారం లభిస్తే.. మరో సాక్ష్యం వెక్కిరిస్తోంది. చూసిన వీడియోలే చూస్తూ.. కనిపించని చెవికమ్మ హత్య కథంతా చెబుతుంది అన్నట్లు సాగుతోంది పోలీసుల విచారణ.

- నేటికీ వీడని గండికోట వైష్ణవీ హత్య మిస్టరీ
- అన్నీ అర్థమై.. అర్థం కాని ఆధారాలే
- చూసిన వీడియోలే చూస్తుంటే సీసీ కెమెరాలు సిగ్గుపడుతున్నాయి..
- వెతికిన చోటే వెతుకుతుంటే పరిసరాలు నవ్వుకుంటున్నాయి..
- దొరకని చెవికమ్మ చెబుతుందా? హంతకుడెవరని
- ఎన్నో అనుమానాలు?.. అన్నింటికీ పోలీసుల వద్దే సమాధానాలు
- కేసులో రాజకీయ ఒత్తిడులు?..
- విచారణలో నెమ్మదించిన పోలీసులు?
- అయేషాకేసులో సత్యంబాబులా వైష్ణవీ కేసులో దొరికే బకారా ఎవరో?

**తొలుత లవర్ లోకేష్‌తో కలిసి వెళ్ళిన హతురాలు రెండు గంటలు లాడ్జ్‌లో గడిపింది.** ఇక్కడ ఏదో జరిగిందని అనుమానం సహజం. ఇక గండికోట మర్డర్ కేసులో.. ముళ్ల పొదల్లో వివస్త్ర దశలో హతురాలి శరీరం దొరికింది. ఇక్కడ అత్యాచారం జరిగిందని అందరూ అనుమానించారు. కానీ ఆమెపై లైంగిక దాడి జరగలేదని వైద్యులు నిర్ధారించారు. అంటే.. లాడ్జ్‌లోనూ ప్రేమికులిద్దరూ ఎటువంటి శారీరక వ్యవహారాల్లో పాల్గొనలేదు. మరి వీరిద్దరి మధ్య ఆ రెండు గంటలూ ఏమి జరిగింది? ఇది సమాధానం లేని ప్రశ్న. 10.47 నిముషాలకు లవర్ గండికోట నుంచి పారిపోయాడు. 11.00 గంటలకు హతురాలి సోదరుడు గండికోటకు వచ్చాడు. ఆ తరువాత ఎప్పుడు గండికోట నుంచి బయటకు వెళ్లాడు. వీరితోపాటు ఆ హతురాలి కోసం ప్రొద్దుటూరు పోలీసులు గండికోటకు వెళ్లారా? లేదా? అంటే ఆరోజున బాధితురాలు ఆచూకీ కోసం పోలీసులు వెళ్లలేదు. మరి ఆమె లవర్‌ను ఎప్పుడు అదుపులోకి తీసుకున్నారు? మంగళవారం గండిపేటలో మృతదేహం ఉన్న ప్రాంతాన్ని మొదట గుర్తించిందెవరు?, అక్కడ మృతదేహం ఉండవచ్చు, అని అనుమానం ఎవరికి వచ్చింది?, మృతదేహం ప్రాంతం సమాచారం పోలీసులకు చెప్పిందెవరు? అన్నిటికంటే.. ఆమె లవర్‌కు ఫోన్ చేసిందెవరు?, ఆమె గండిపేటలో ఉండవచ్చని అనుమానం ఎందుకు వచ్చింది?, గతంలోనూ ఆమె తన లవర్‌తో గండిపేటకు వచ్చేదా?.. వంటి విషయాలపై పోలీసులు ఇప్పటికే సమాచారాన్ని సేకరించి ఉండవచ్చు. సరే ఈ విషయం పక్కన పెడదాం.
వైష్ణవీని లవర్ లోకేష్ చంపలేదు. కుటుంబ సభ్యులూ చంపలేదు. కానీ క్రైమ్ సీన్‌ను పరిశీలిస్తే.. మిగతా 2పేజీలో

# ఏటూరు కాల్వకు నీరు విడుదల

వార్త 8వ పేజీలో



## ఫిర్యాదుదారులకు సత్వర పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)


కలదని మా భూమిని ఆనుకొని కేసీ కాలువ పోతున్నందున కేసీ కాలువ సరిహద్దులు తెలియచేయాలని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ సమర్పించారు. కడప మూసాపేట నగర్ కు చెందిన అమూజాన్ తన తల్లి 35 సంవత్సరాల ఐసిడిఎస్ శాఖలో అంగన్వాడి వర్కర్ గా పనిచేసి ఇటీవల మరణించిన నేపథ్యంలో తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేది క కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు, జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలతో ఎస్పీ ముఖా ముఖి మాట్లాడి వారిసమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది సహాయ సహకారాలు అందించారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఎంట్రన్స్ ఫలితాలలో ఎంజిఐటి విద్యార్థుల హవా



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** తాజాగా వెలుబడిన ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ ఎంట్రన్స్ ఫలితాలలో స్థానిక ఎంజిఐటి కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రభంజనం కొనసాగించారు.తమ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు సోమవారం సంస్థ చైర్మన్ ముడమాల గురుప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రిజ్వానా 524, గంగోత్రి 606, సానీల 1002, జయంతి 1221, కీర్తి 1646 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ విద్యా బోధన, క్రమశిక్షణ,అంకిత భావంతో ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సంస్థ వైస్ చైర్మన్ ముడమాల సుస్మిత అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామని, ఈ విజయానికి కారకులైన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ సిపిఐ(ఎం) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్ (102) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తిరువనంతపురంలోని ఎస్‌యుటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించడం బాధాకరమని, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపి యం జిల్లా కార్యవర్గ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం కమలాపురం లో మాట్లాడుతూ అచ్యుతానందన్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. .వామపక్ష పార్టీలో చీలిక వచ్చిన తర్వాత సిపిఎంను స్థాపించడంలో అచ్యుతానందం ఒకరని ఆయన అన్నారు. వి.ఎస్. అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. 2006-11 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు.ఆయన అనేక ప్రజా పోరా టాలకు నాయకత్వం వహించి 1980 నుండి 1991 వరకు సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. ప్రస్తుతం ఆయన సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కమిటీకి రెగ్యులర్ ఆహ్వానితులుగా ఉన్నారని, ఆయన మరణం బాధాకరమన్నారు.

# మరో అయేషా మీరాగా..వైష్ణవి!

(మొదటి పేజీ తరువాయి)

ఆమె బ్యాగ్ దొరికింది ఎక్కడ? ఉదయం లవర్ తో వచ్చే సమయంలోనూ భుజంపై ఆమె బ్యాగ్ ఉంది? కోటలో ఓ ప్రాంతంలో ఆమె బ్యాగు, చున్నీ దొరికాయి. అక్కడ నుంచి ఆమె ఎక్కడికి వెళ్లింది. ఆమె వెళ్లిందా? లాక్కుని తీసుకువెళ్లారా? ఆమె శరీరంపై వేలి ముద్రలు, దారిలో కాలి ముద్రలు లభించని రీతిలో ఈ మర్డర్ చేయగలిగే క్రిమినల్ సామర్థ్యం ఎవరిది? ఈ హత్యలో ప్రొఫెషనల్ కిల్లర్స్ ఉన్నారా? ఈ హత్యకు సుపారీ ఇచ్చేంత ఆర్థిక స్థోమత ఎవరిది? ఆరా తీయాలి. అయితే ఇది ముమ్మాటికీ కిరాయి హత్యే.

**పోలీసులు లోతైన విచారణ?..**

బాలిక హత్యకు ప్రీ ప్లాన్ గా స్కెచ్ వేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రియుడు, కుటుంబ సభ్యులు కాకుండా బాలిక హత్య కేసులో కొత్త వ్యక్తుల ప్రమేయంపై ఆరా తీస్తున్నారు. బాలికను హత్య చేయడానికి గత మూడు నెలలుగా రెక్కీ? చేసినట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పలుమార్లు బాలిక తన ప్రియుడుతో కలిసి గండికోటకు వెళ్లినట్లు తెలుస్తోంది. పక్కా సమాచారంతోనే బాలిక, ఆమె ప్రియుడిని హత్య చేయడానికి పథకం పన్నారని పోలీసుల అనుమానం. హత్యకు మూడు రోజుల ముందు ప్రియుడితో ఇంస్టాగ్రామ్‌లో చాటింగ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఎక్కడ? ఎప్పుడు? ఎలా? కలవాలి అనే దానిపై చాటింగ్ జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చాటింగ్ ను కుటుంబ సభ్యులు పసిగట్టారా?.. పక్కా సమాచారంతోనే ఈ హత్య జరిగిందా? అన్న కోణంలో సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు . ఇది సరే.. హతురాలికి సొంత ఫోన్ లేదు. మరి ఎవరి ఫోన్ లో చాటింగ్ చేసింది. ఈ ఫోను ఎవరిది? ఇదే నిజమైతే.. హత్యకు కీలక ఆధారం దొరికినట్టే. లవర్, హతురాలి బంధువుల ఫోన్ సీడీఆర్ అసలు నిజాలను బయటపెడతాయి. మరీ పోలీసులు ఎందుకు వేర్వేరు కోణాల్లో కాలం గడుపుతున్నారు?

**ఆయేషా మీరా కేసులో ... పచ్చి నిజాలు**

ఆయేషా మీరా హత్య జరిగి 18 ఏళ్లు గడుస్తున్నాయి. ఈ కేసులో ఒక్క ఆధారమూ దొరకటం లేదు. రక్తసిక్తమైన ఆయేషా మీరా మృతదేహంపై అత్యాచారం జరిగింది. ఈ కేసులో వేలి ముద్రలు దొరకలేదు. కనీసం ఘటన స్థలిలో శవాన్ని ఈడ్చుకువెళ్లిన నేరస్థుల పాదముద్రలూ లభించలేదు. కానీ పోలీసులకు నిజాలు చెప్పటానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. పచ్చి నిజాలను కొందరు చెవుల్లో గొణిగితే.. మరి కొందరు బాహటంగానే చెప్పుకొన్నారు. కోర్టులో నిజాలను వెళ్లగక్కలేదు. ఆరోజున హాస్టల్ లో .. భోజనంలో మత్తు పదార్థం కలిపారని, ఐదుగురు విద్యార్థినులూ అదే భోజనం చేసి.. చిత్తుగా నిద్ర పోయిన తరువాత ఆయేషా మీరాను దారుణంగా చంపారని, ఇందుకు ప్రధాన కారణం ఆమె బతికి ఉంటే.. ఓ చీకటి నిజం వెలుగు చూస్తుందనే భయంతోనే ఆమెను చంపేశారని ఇబ్రహీంపట్నంలో చెప్పుకున్నారు.

**గండిపేట హత్యలోనూ ...**

గండిపేటలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య వెనుక చీకటి కోణం ఉందని ప్రొద్దుటూరు మార్మోగిపోతోంది. ముగ్గురు వ్యక్తులు కీలక పాత్ర పోషించారని.. అప్పటికప్పుడు జరిగిన ఘటన కాదని, ముందే పథకం రచించారని ప్రచారం జరుగుతోంది. ఎన్ని నిజాలు తెలిసినా.. జనం మాత్రం నోరు విప్పరు. పోలీసులకు చెప్పరు. ఇక రాజకీయ నాయకుల రంగ ప్రవేశం మామూలే. ఇప్పటికే జిల్లాకు చెందిన ఒక కీలక నేత ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. పోయినోళ్లను తిరిగి తీసుకురాలేమనే సిద్ధాంతంతో.. ఈ బాధితురాలి కేసును దారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతాయని జనం అభిప్రాయపడుతున్నారు. ముందు లవర్ ను చంపేద్దామనుకున్నారు. కుదరలేదు. హత్యానేరంలో జైలుకు పంపించాలనుకున్నారు. అదీ జరగలేదు. ఇక ఇప్పుడు పోలీసులకు ఓ హంతకుడు కావాలి. ఆయేషా మీరా కేసులో సత్యంబాబు దొరికినట్టే.. గండికోట విద్యార్థిని వైష్ణవీ హత్య కేసులో మరో బకరా కోసం అన్వేషణ జరుగుతోందని జనం గుసగుసలాడుతున్నారు. కానీ.. ఫోన్ కాల్ డేటాతో.. కనీసం 60 వేల ఫోన్ నెంబర్లను ట్రేస్ చేసి.. విజయవాడలో చిన్నారి వైష్టవి హత్య కేసును(2010) చేధించటమే కాదు.. ముగ్గురు హంతకులకు జీవిత ఖైదు శిక్ష పడే రీతిలో దర్యాప్తు చేసిన ఏపీ పోలీసులు..ఈ గండికోట రహస్యం మిస్టరీని తప్పక చేధిస్తారని ఆశిద్దాం. పోలీసులు నేతల ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారనే ప్రచారం సాగుతోంది.

## సమ్మెను విరమించండి

(మొదటి పేజీ తరువాయి)

మరియు కేటగిరి III లో ఉన్న సిబ్బందికి రూ. 3,500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వు 124 జారీ చేసిన నేపథ్యంలో ప్రజలకు కలుగుతున్న తీవ్ర అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే సమ్మెను విరమించి అన్ని రకాల మున్సిపల్ నాన్ పిహెచ్ పొరుగు సేవల సిబ్బంది విధులలో చేరవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## కోనరాజుపల్లె లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం మాడపూరు పంచాయతీ కోనరాజు పల్లెలోని ఎస్సీ, బిసి కాలనీలలో సోమవారం స్థానిక టిడిపి నాయకులు పుల్లారెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, పాల డైరీ చించిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచాలు పేల్చి, పూల మాలలు, శాలు వాలు కప్పి గ్రామంలోకి ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మం చూరు సూర్యనారాయణ రెడ్డి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ అవ్వ తాత లను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలు సుకుం టూ ముందుకు సాగారు రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్య పడుతుందని గ్రామంలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి, టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, రొండా చంద్రశేఖర్ రెడ్డి, సూర గంగిరెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో ఆంధ్ర రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

బీటెక్ రవి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రజలతో ముఖాముఖిగ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ సంక్షేమ రాజ్యం నెలకొన్నదన్నారు, ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అవి నేరుగా లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు, ఇంటింటికీ వెలుగు ప్రతి మనిషికి నూతన ఆశలు అనే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని, ఇది కేవలం మాటల్లో కాదు, వాస్తవాల్లోనూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు, పింఛన్లు, రేషన్, తల్లికి వందనం, వైద్యసేవలు మొదలైన అన్ని రంగాల్లోనూ చంద్రబాబు నాయకత్వం క్రొత్త జోష్ తీసుకొచ్చిందన్నారు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు, వార్డు ప్రజలు తమ సమస్యలు నేరుగా బీటెక్ రవికి కి తెలియజేయగా, ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణమే అధికారులను ఆదేశించారు. గ్రామంలో పలువురు వృద్ధులు, మహిళలు, యువత తదితరులు చంద్రబాబు పాలనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇప్పుడు నిజమైన పాలన నడుస్తోంది అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేశారు, చంద్రబాబు కల ఇంటింటికీ అభివృద్ధి, ప్రతి మనిషికీ భరోసా. అదే దిశగా మేము ప్రతి రోజు పనిచేస్తున్నాం. ఈ ప్రభుత్వం ప్రతి ఒకరికి మేలు చేస్తుందని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే చంద్రన్న ఆశయమని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి ,మహబూబ్ బాషా, ఖాసిం వలి ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రేకులకుంటలో సుపరిపాలనలో తొలి అడుగు





**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేకులకుంట పంచాయతీ బూత్ నెంబర్ 230 లక్ష్మీ బాలాజీ నగర్ నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బి.మఠం మండల మాజీమండలాధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు, టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు అమరావతి,వెంకటసుబ్బయ్య, పెరుగు వీరయ్య, టిడీపి కార్యకర్తలు జయన్న,పెంచలయ్య, కృష్ణయ్య,పెరుగు పెద్ద వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, బ్రహ్మానాయుడు, కిట్టిగారివెంకటేశు,రాజారత్నం,నరసయ్య,సిద్ధండెన్నీ, మల్లేష్, పాల్గొన్నారు.

## నూతన ఆర్ఐవోగా టిఎన్వి వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గౌరవనీయులైన సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, విజయవాడ వారి ఆదేశాల మేరకు, బండి వెంకట సుబ్బయ్య స్థానంలో ఆర్ఐఓగా టిఎన్వి వెంకటేశ్వర్లు నూతన ఆర్ఐఓగా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి దేవదాయ శాఖ మంత్రిని ఆహ్వానించిన పిట్ పర్సన్ శంకర్ బాలాజీ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన కళ్యాణమండపంలో వచ్చే నెలలో జరిగే శ్రీ మాతా గోవింద మాంబ సమేత శ్రీ వీంబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కల్యాణ మహోత్సవమునకు రావాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిని ఆహ్వానించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ యొక్క మాస కల్యాణంలో స్వామి వారి భక్తులు అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే స్వామివారి రథం మాడవీధులు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారములు ఉంటాయని తెలియజేయడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం నాయకులు రితీష్‌కుమార్ రెడ్డి వారి కుమారుల పేరిట రెండు లక్షల రూపాయలు ఈ యొక్క మాస కళ్యాణంనకు శాశ్వత ఉభయదారులుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగినదిని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అన్నారు.

## బైకు అదుపుతప్పి బ్రిడ్జి కల్వర్టు గుంతలో పడి ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు





**బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం వంకమర్రి వద్ద బైక్ అదుపుతప్పి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కల్వర్టు గుంతలో పడి ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయని స్థానికులు వివరాల్లోకి వెళితే సోమవారం కాశి నాయన మండలం వంకమర్రి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా జెసిబి ఆపరేటర్ నిర్మాణం పనుల నిమిత్తమై బైకు పై ఇద్దరు యువకులు ప్రయాణిస్తూ అదుపుతప్పి కొత్తగా నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పై నుండి కల్వర్టు కోసం తీసిన గుంతలో పడి ఒకరుమరణించగా మరి ఒకరికి తీవ్ర గాయాలవడంతో వెంటనే అక్కడ ఉన్న స్థానికులు ఆసుపత్రికి మరణించిన యువకుని. వివరాలు ఇలా ఉన్నాయి మరణించిన వ్యక్తి పేరు శ్రీరాములు (26) అతని సొంత ఊరు వనపర్తి సమీపంలోని క్రిష్ణగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారుగాయాలతో ఉన్న యువకుడు నాని వయసు 17. మీరు ఇరువురురోడ్డు నిర్మాణంలో జెసిబి పనుల నిమిత్తం ఆపరేటర్ గా పనుల నిమిత్తం చేసేందుకు వస్తుండగా శ్రీరాములు మరణించడం చాలా బాధాకరమైన స్థానికులు బాధను వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పంటలకు యూరియా అధికంగా వాడొద్దు

### జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్రా నాయక్



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** రైతులు పంటల సాగు చేసేటప్పుడు యూరియా అధికంగా వాడొద్దని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్రా నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని చెన్నూరు రైతు సేవా కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన యూరియా స్టాక్‌ను పరిశీలించి రైతులకు యూరియాను పంపిణీ చేశారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పంటలకు అవసరమైన దానికంటే యూరియా ఎక్కువ మోతాదులో పంటలకు వేస్తున్నారని అలా వేయడం వల్ల భూమిలో భూసారం దెబ్బ తినడమే కాకుండా చీడపీడలు ఆశిస్తాయన్నారు. ఖరీఫ్‌లో రైతులు ఎకరాకు 100 కేజీలు చొప్పున యూరియా మూడు దఫాలుగా వేసుకుంటే సరిపోతుందని అంతేకాకుండా దుక్కిలో పోటాష్ ఎరువును తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని అవసరం మేరకు ఆయా రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేస్తామని రైతులు యూరియా గురించి ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి ఎస్ గోవర్ధన్, మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు రెడ్డి నాగేశ్వరి, హార్టికల్చర్ ఎంపిఈఓ లక్ష్మీదేవి ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌కు త్రిబుల్ యాక్టర్‌గా, వంటకు కమాటి వాచ్ మెన్ ఒక్కరే దిక్కు?




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ వాచ్‌మేన్ వంట మాస్టర్‌గా కమాటిగా విధులు నిర్వహిస్తున్నారు. హాస్టల్లో మొత్తం 96 మంది బాలికలు కలరు ఒక వాచ్ మెన్ అన్ని పనులు చేస్తుంటే మిగతా సిబ్బంది ఎక్కడ ? వారు తమ ఉన్నారా లేరా అనే రీతిలో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఆరోపించారు పై అధికారులు వెంటనే స్పందించి వంట మాస్టర్‌ను కమాటీని నియమించాలని సిపిఐ మండల కార్యదర్శి అధికారులకు తెలియజేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యమా అలక్షమా అనేది విషారించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ ఉన్నత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం పై దృష్టి నిలపాల్సి ఉందని ఆయన డిమాండ్ చేశారు.

## చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో చిన్నపాటి వర్షానికి రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో కొన్ని రోడ్లు తగ్గుదల కావడంతో చిన్నపాటి వర్షం పడిన రోడ్ల పైన నీరు నిలిచి అధ్వానంగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. అంతేగాక ఈ కాలనీ పరిధిలో ఇందిరమ్మ లేఅవుట్ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడం కూడా సమస్యగా ఉందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారుల స్పందించి ప్రకాష్ నగర్ కాలనీలో తగ్గుదల ఉన్న రోడ్లను వేయాలని స్థానిక కాలనీవాసులు కోరుతూ ఉన్నారు.

## రేకులకుంటలో సుపరిపాలనలో తొలి అడుగు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేకులకుంట పంచాయతీ బూత్ నెంబర్ 230 లక్ష్మీ బాలాజీ నగర్ నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బి.మఠం మండల మాజీ మండలాధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు, టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు అమరావతి, వెంకట సుబ్బయ్య, పెరుగు వీరయ్య,టిడీపి కార్యకర్తలు జయన్న,పెంచలయ్య, కృష్ణయ్య, పెరుగు పెద్ద వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, బ్రహ్మానాయుడు, కిట్టి గారి వెంకటేశు, రాజారత్నం నరసయ్య, సిద్ధం డెన్నీ, మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేరళ మాజీ సీఎం కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి సంతాపం



**కడప – మేజర్‌న్యూస్ :** సీపీఎం వ్యవస్థాపక నాయకుల లో ఒకరు. కేరళ మాజీ ముఖ్యమంత్రి. ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, భారత రాజకీయలకు తీరని నష్టం. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తున్నట్లు ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రవిశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి అచ్యుతానందన్ సేవలను ఆయన కొనియాడారు.

## నామమాత్రపు వేతనాల పెంపు సరికాదు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నామమాత్రపు వేతనాల పెంపు సరికాదని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడులు ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జీవో నెంబర్ 124 తాత్కాలిక ఉపశమనమే దీనిపై ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదని వివరించారు. రాష్ట్రంలోని మునిసిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం 21000 24,500 వేతనాలు గ్రేడ్ల వారీగా చెల్లించాల్సి ఉంటే అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం 18500, 21500, 24,500 రూపాయల వేతనాలుగా కోతకోసి 3000 రూపాయలు మాత్రమే పెంచడం సమంజసం కాదని వారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇరువురు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లిస్తామని చెప్పి అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పి నేడు వాటి ఊసు లేకుండా 3000 వరకే %+శీ% విడుదల చేయడం ఏంటని వారు ప్రశ్నించారు రెగ్యులర్ ఉద్యోగ కార్మికులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆరు డిఏలు సరెండర్ లీవ్ ల ఎన్కాష్మెంట్ రిటైర్డ్ కార్మికుల గ్రాటిటి చెల్లింపులు ఎప్పుడో ప్రకటించకుండానే చేయడమంటే ఈకూటమి ప్రభుత్వ దయాదాక్షినియాల మీదే విడుదలలు అన్నట్లు వ్యవహరించడం మున్సిపల్ ఉద్యోగం కార్మికుల చట్టపరమైన హక్కులను కాలరాయడం వంటిదేనని వీటిపై భవిష్యత్ పోరాటాలను ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిర్మిస్తుందని అందుకు మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉండాలని వారు ప్రకటనలో తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు రాజేష్, మున్సిపల్ నేతలు లక్ష్మీదేవి,అరుణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద"కృషితో వెల్లాలకు మహర్దశ



### ఆలయ పునః నిర్మాణానికిరూ4 కోట్లు మంజూరు

### ధూప దీప నైవేద్యం కింద ఆలయాల ఎంపిక

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికంగావెల్లాల పుణ్యక్షేత్రం విరాజిల్లుతోంది త్రేతా యుగంనాటి చరిత్ర ఇక్కడ వెలిసిన శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామికి ప్రతి ఏటా పారువేట బ్రహ్మోత్సవాలు అనాది నుండి కొనసాగుతున్నాయి రాజుల కాలంలో ఈ ఆలయాలు నిర్మితమయ్యాయి క్రమిపి ఆలయ నిర్మాణాలు శిధిలావస్థకుచేరుతుండడంతో రాష్ట్ర దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ నిధులతో ఆలయాల పునఃనిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది ఇప్పటికే శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునః నిర్మాణాం గ్రానైట్ రాయితో అద్భుతంగా నిర్మాణం జరుగుతోంది ఈ ఆలయ పునఃనిర్మాణానికి ఆలయ నిధులతో కలిపి రూ 3.55 కోట్లు మంజూరు చేసింది ఈ ఆలయం పక్కనే ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం శిలావస్థకు చేరుతుండడంతో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిఈ ఆలయపునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు ఆలయ కాంట్రిబ్యూషన్ తో కలిపి సి జి ఎఫ్ క్రింద రూ4కోట్లు నిధులు మంజూరయ్యాయి అందులో దేవదాయ శాఖ రూ3.20 కోట్లు ఆలయ కాంట్రిబ్యూషన్ 80 లక్షలు ఉంటుంది ఆ మేరకు నిధులు మంజూరు పై ఉత్తర్వులు వచ్చాయి తొందర్లోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసుకొనిఆలయనిర్మాణపనులుచేపట్టనున్నారు ఈ రెండు ఆలయాలు నిర్మాణం జరిగితే వెల్లాల పుణ్యక్షేత్రం మరింత శోభనయంగా నిలుస్తుంది

**మూడు ఆలయాలకు ధూప దీప నైవేద్యం**



మండలంలోని మూడు ఆలయాలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రతిపాదన మేరకు దూపదీప నైవేద్యం కింద ఎంపికయ్యాయి గోపాయపల్లి గ్రామంలోని రామాలయం, కుమ్మర పల్లెలో శివాలయం, పర్లపాడు లోని రామాలయాన్ని ధూప దీప నైవేద్యం కింద ఎంపిక చేశారు ఈ మూడ ఆలయాల్లో ప్రతిరోజు ధూప దీప నైవేద్య కార్యక్రమాలు నిర్వారామంగా కొనసాగడానికి నెలకు ఒక్కో ఆలయానికి రూ10 వేలు నిధులు దేవదాయ శాఖఅందజేస్తుంది వెల్లాల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి నిధుల మంజూరు ధూప దీప నైవేద్యం కింద ఆలయాలను ఎంపిక చేసినందుకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి మాజీ జడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి వెల్లాల ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి వెల్లాల దేవస్థానం మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆశీస్సులు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి ఉండాలని ఆకాంక్షించారు.

## రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

### బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, మైదుకూరు తహసీల్దార్ నరేంద్రలు ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. మైదుకూరు పట్టణంలోని స్వచ్ఛంద సంస్థల సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో చంద్రమోహన్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి అయన చేతుల మీద సర్టిఫికెట్ అందచేశారు.రక్తదానం పట్ల అపోహలు పోగొట్టుకొని యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మైదుకూరు తాసిల్దార్ నరేంద్ర మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదానం పునర్జన్మణిస్తుందన్నారు.ఈ సందర్భంగా సంతోష్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యంను అభినందించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, కౌన్సిలర్ కుర్రా రాధాకృష్ణ , జెబివిఎస్ వ్యవస్థాపకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సమస్య పరిష్కారం

### తాహశీల్దార్ శ్రీవాణి ప్రత్యేక కృషి - వీవర్స్ కాలని ప్రజలు హర్షం..

**వల్లూరు, మేజర్‌న్యూస్:** దుగ్గాయిపల్లి వీవర్స్ కాలని ప్రజల స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి వల్లూరు తహశీల్దార్ శ్రీవాణి ప్రత్యేక చొరవ చూపారు, రెవిన్యూ అటవిశాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారానికి సోమవారం మార్గం సుగమం చేశారు, స్మశాన వాటిక స్థలం కంచెకు వేసిన తాళాలను తీయించి వేశారు, స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేసిన తాహశీల్దార్ శ్రీవాణిని దుగ్గాయిపల్లి వీవర్స్ కాలని ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు వీవర్స్ కాలని ప్రజలు గ్రామ దగ్గరలోని ఓ స్థలాన్ని అంత్యక్రియలకు ఉపయోగించుకుంటూ వస్తున్నారు, అయితే అటవీశాఖ అధికారులు ఆ స్థలం తమ పరిధిలోకి వస్తుందని ఆ స్థలానికి కంచెవేసి తాళం వేశారు, వీవర్స్ కాలని ప్రజలు ఈ స్థల విషయంపై తాహశీల్దార్ శ్రీవాణి కి గత నాలుగు రోజుల క్రితం వినతిపత్రం అందజేశారు, ఆ మేరకు తాహశీల్దారు శ్రీవాణి స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, తహశీల్దార్ చొరవతో ఈ సమస్య




పరిష్కారం కావడంతో వీవర్స్ కాలని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్ ఇన్స్పెక్టర్ సందీప్, సర్వేర్ మహేష్, వీఆర్వో సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళను కాపాడే సొంత ఊరికి తరలింపు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండలం పరిధిలోని నిడుజువ్వి గ్రామ సమీపంలో ఓ మహిళ కూలి పనులు దొరకగా రోడ్డుకు అడ్డంగా నిలబడి ఆత్మహత్యకు పాల్పడుతున్న తరుణంలో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని ఆ మహిళను కాపాడి సొంత ఊరికి తరలించిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు చెం దిన మాణికమ్మ అనే మహిళ కూలి పని కోసం ఇక్కడికి వచ్చింది. ఇక్కడ పనులు దొరకక పోవడంతో ఇంటికి పోలేని పక్షంలో, ఇక్కడ ఉండలేక ఆత్మహత్యకు ప్రయత్నం చేస్తూ, రోడ్డుకు అడ్డంగా లారీ లకు, బస్సులకు వచ్చే వాహనాలకు అడ్డంగా నిలబడి చని పోవుటకు ప్రయత్నం చేసింది. ఇది గమనించిన స్థానిక నిడుజివ్వి గ్రామ ప్రజలు వెంటనే ఎర్రగుంట్ల సిఐ నరేష్ బాబు విషయం తెలియజేశారు. సీఐ నరేష్ బాబు స్పందించి వారి సిబ్బందిని పంపించి ఆమెని తీసుకొని ఆ సిబ్బంది ఆమెకీ నచ్చజెప్పి ఆమె ను తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమంలో క్షేమంగా చేర్పించారు. తర్వాత ఆ ఆశ్రమ నిర్వహికుడు నాగేంద్ర ఆ మహిళ బంధువులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఈ విషయమును హెడ్ కానిస్టేబుల్ గోపాల్ ఆమె బంధువులకు తెలియజేశారు. తర్వాత వారు రాలేని పక్షంలో ఇక్కడి నుంచి ఆమెని హెడ్ కానిస్టేబుల్ గోపాల్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కు టికెట్ తీసి రైలు ఎక్కించి వారి ఊరికి వారిని క్షేమంగా తరలించడం జరిగింది.

# ఆర్.ఎస్.ఎఫ్.ఆధ్వర్యంలో ఛలో వై.వి.యు.

### వందలాదిమంది విద్యార్థులతో ముట్టడిస్తాం - ఆర్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు యాదవ్

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ పరిధి లోని బి..ఎడ్ కళాశాలలో భవనాలు,, అధ్యాపకులు లేనిచో వాటిపై రెండు రోజుల్లో కమిటీ వేసి చర్యలు తీసుకోని పక్షంలో ఛలో వైవియుకి పిలుపు నిస్తామని ఆర్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు డి.ఎం. ఓబులేసు హెచ్చరించారు. సోమవారం వైవియు పరిపాలనా భవనంలో రిజిస్ట్రార్ పద్మని, సిడిసి డీన్ రఘుబాబుని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం బి.ఎడ్ లా పరీక్షల సందర్భంగా ఆర్.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ఆందోళన చేయటం జరిగింది. దానికి స్పందించిన అధికారులు ఆయా కళాశాలలను తనిఖీ చేసి దానిపై కమిటీ వేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది. కానీ, గత శనివారం వై.వి.యు. వీ.సి. అల్లం శ్రీనివాసరావు కళాశాల యాజమాన్యాల సమావేశంలో కుట్రపూరితంగా అఫీలియేషన్ చేయటానికి సిద్ధమయ్యారనీ అన్నారు. బి.ఎడ్,, లా కళాశాలలకు తరగతి గదులు, అధ్యాపకులు, లైబ్రరీ, కనీసం కాలేజీ పేరుకు సంబంధించిన బోర్డు కూడా లేకుండా, ఒక గదిలో కూర్చుని అఫీలియేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వర్సిటీ అధికారులు హామీ ఇచ్చిన విధంగా కమిటీని రెండు



రోజుల్లో వేసి, ఆయా కళాశాలల పై కఠిన చర్యలు తీసుకొని పక్షంలో ఆర్.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో వందలాది మం దితో ఛలో వై.వి.యు.కి పిలుపునిచ్చి పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు..

## సిపిఐ కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ పిలుపు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కడపజిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ సమాజం కోసం మానవులంతా సమానులనే నినాదం ఒక ప్రత్యేక దృష్టి తో కలసి ఉంటే కలదు సుఖం అనే మాటలోనే బడుగు జీవుల యొక్క జీవన స్థితి గతులు నేటి సమాజంలో మానవతా వాదులముగా మనమంతా ఒకటే అని అభివృద్ధి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కలసపాడు మండలం సస్యశ్యామలం కావాలంటే రాచ్చెరువును రిజర్వాయర్ గా చేస్తేనే కలసపాడు మండలం సస్యశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా తడుకువాగు చెరువు ను పునరుద్ధరించి తడుకు చెరువు ప్రాజెక్టు ద్వారా కలసపాడు మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని అందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సునీల్ కుమార్ కోరారు.

## ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి

### తహసిల్దార్ నజీర్ అహమ్మద్ భాష



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తహసిల్దార్ కార్యాలయంలో స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని తాసిల్దార్ నజీర్ భాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి పరిష్కార మార్గం చూపే విధంగా సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం నుండి వస్తున్నటువంటి అర్జీలు అందజేస్తే సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు దూరప్రాంతాలనుంచి వచ్చి అర్జీలు అందజేస్తున్నారన్నారు. వారి నమ్మకం వమ్ముకాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం అర్జీదారులకు కొన్నింటి సమస్యలను సత్తెరమే పరి ష్కారం మార్గం చూపి మరికొన్నిటిని తొందరలోనే పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి

### – ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సుపరిపాలన, ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంలో వెలుగు చూస్తున్న విషయాల ద్వారా జగన్ పులివెందుల పరువు, జిల్లా పరువు తీశాడని, సిఎం పదవికి కళంకం తెచ్చాడని ఆవేదన వెలిబుచ్చారు. త్రాగుబోతుల రక్తంతో ప్రభుత్వాలను నడపాలని, రాజకీయాలు చేయాలని అనుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రతి నేరం వెనుక త్రాగుడు ఉంటుందని, మద్యపాన నిషేధం అమలు సాధ్యం కాదని, ప్రభుత్వాలకు నిధుల కొరత ఏర్పడుతుందని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. గుజరాత్, బీహార్, మిజోరం, నాగాలాండ్, లక్ష్యదీవుల్లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్న విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా రాష్ట్ర జీఎస్టీ పెరుగు తుందన్నారు. మద్యం కుంభకోణాలు జరుగకుండా ఉండాలంటే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ఎస్‌కెఆర్ & ఎస్‌కెఆర్ గవర్నమెంట్ మహిళ డిగ్రీ కళాశాలలో క్లైమేట్ చేంజ్ పైన అతిథి ఉపన్యాసం




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్ కె ఆర్ & ఎస్ కె ఆర్ గవర్న మెంట్ మహిళ డిగ్రీ కళాశాలలో క్లైమేట్ చేంజ్ పైన అతిథి ఉపన్యాసం ప్రొఫె సర్ షావలి ఖాన్ గారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మొదట కళాశాల ప్రిన్సిపల్ వేమల సలీం భాషా గారు మాట్లా డుతూ ప్రస్తుత జీవన విధానములో వాతావరణం యొక్క ప్రభావం చాలా ఉందని అది మానవాళికి ఇతర జంతుజాలానికి చాలా ముప్పు కలిగిస్తుందని తెలియజేశారు. అనంతరం డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం ప్రొఫెసర్ షావలి ఖాన్ ను పరిచయం చేశారు. అనంతరం అతిథి ఉపన్యాసములో ప్రొఫెసర్ గారు వాతావరణ మార్పులకు కారణమైన అంశాలైన ఆవాసవిచ్ఛిన్నము, ఓజోన్ పొర దెబ్బతినటం, వలసలు వెళ్లడం, ధ్రువ ప్రాంతాలలో జరిగే మార్పులు తదనుగులుగా సముద్రాలలో నీటి ఎత్తు పెరగటం, మంచు కొండలు కరిగిపోవటం, గ్రీన్ హౌస్ వాయువుల ప్రభావము, వివిధ రకాలైన వాతావరణ కాలుష్యాలు, కొన్ని ప్రాంతాలలో జరిగే నీటి కొరత, అధిక వర్షపాతాలు, సారవంతమైన భూమి బీడు భూములుగా మారటం, జల జీవరాసులకు కలిగే ముప్పు,ఉత్పత్తి తగ్గటం, ఆహార పదార్థాల డిమాండ్, తద్వారా ఏర్పడే పౌష్టి కాహార లోపం వల్ల చాలా దేశాలలో మాల్ న్యూట్రిషన్తో ఎంతోమంది చని పోవడం, మొదలగునవి విద్యార్థినులకు చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో బోటనీ డిపార్ట్మెంట్ అధ్యాపకు లు నాగరత్నమ్మ, అనురాధ, ఇ తర అధ్యాపకులు మంజుల,రమ్య స్మిత విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్ర మం చివరగా ప్రొఫెసర్ షావలి ఖాన్ ను దృశ్యాలువాతో సన్మానించడం జరిగింది.

## తరగతులు నిర్వహించని బి.ఎడ్ లా కళాశాల పై చర్యలు తీసుకోవాలి

### అధికారులతో కమిటీ వేస్తామన్నారు,కాలయాపన చేస్తున్నారు




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రెండు రోజుల్లోగా కమిటీ వేసి చర్యలు తీసుకోకపోతే వందలమంది విద్యార్థులతో ఛలో వైవియు కు పిలుపు.బి. ఎడ్, లా కళాశాలకు భవనాలు, అధ్యాపకులు లేకుండా ఎలా ఆఫిలియేషన్ ప్రక్రియ మొదలెడతారు.వర్సిటీ అధికారుల చర్యలవలన బి. ఎడ్, లా విద్య భ్రష్టుపడుతుంది.తక్షణమే కమిటీ వేసి చర్యలు తీసుకోవాలి, లేకుంటే ఆందోళనలు.వర్సిటీ అధికారులను కలిసిన ఆర్. ఎస్. ఎఫ్ నాయకులు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ యోగివేమన విశ్వ విద్యాలయం పరిధి లోని బి. ఎడ్, లా కళాశాలలో భవనాలు, అధ్యాపకులు లేకున్న వాటి పై రెండు రోజుల్లోగా కమిటీ వేసి చర్యలు తీసుకోకపోతే ఛలో యోగి వేమన యూనివర్సిటీ కి పిలుపునిస్తామని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. సోమవారం వైవియు పరిపాలన భవనం లో రిజిస్ట్రార్ పద్మ గారిని, సిడిసి డీన్ రఘుబాబు గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారల క్రితం బిఎడ్, లా పరీక్షల సందర్భంగా ఆర్. ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారాణి ఆందోళన చేయడం జరిగింది. దానికి స్పందించన వర్సిటీ అధికారులు కమిటీ వేసి ఆయా కళాశాలను తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ గత శనివారం ఇంచార్జ్ విసి అల్లం శ్రీనివాసరావు గారు కళాశాల యాజమాన్యల సమావేశం లో కుట్రపూరితంగా ఆఫిలియేషన్ చేయడానికి సిద్ధమా య్యర న్నారు.బి.ఎడ్, లా కళాశాలకు తరగతి గదులు, అధ్యాపకులు, లైబ్రరీ, కనీసం కాలేజీ పేరు బోర్డు లేకుండా, ఒక రూమ్ లో అడ్మిషన్స్ చేస్తున్న వారికి ఎలా అఫిలియేషన్ ఇస్తారాణి ప్రశ్నించారు. గతంలో వర్సిటీ అధికారులు చెప్పి నట్లు గానే కమిటీ ని రెండు రోజుల్లోగా వేసి ఆయా కళాశాలపై కఠిన చర్యలు తీసు కోకపోతే ఆర్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఛల్లో వైవియు కు పిలుపునిచ్చి పరి పాలన భవనాన్ని వందలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చ యించారు.

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించండి

### – టిటిడి పాలక మండలి సభ్యునికి వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డిని బిజెపి నాయకులు కోరారు. సోమవారం బిజెపి నాయకులు గాలిహరిప్రసాద్, దొంతు సుమన్, రామచంద్రారెడ్డి, రవి యాదవ్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేళ్ల నుంచి ప్రారంభానికి నోచుకోని టిటిడి కళ్యాణ మండపాన్ని వెంటనే తెరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో నాయీ బ్రహ్మణులను నియమించేలా చర్యలు చేపట్టాలని, గండి క్షేత్రానికి టిటిడి నుంచి రావాల్సిన బంగారు, వెండితో పాటు లడ్డు ప్రసాదం తయారు చేసేందుకు పోటు నిర్మాణానికి అవసరమైన నిధులు టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు చేయించాలని కోరారు. మంగళవారం జరిగే పాలక మండలి సమావేశంలో చర్చించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని టిటిడి పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

## ప్రజల ఫిర్యాదులు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి

### –తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ యెమిరెడ్డి సంజీ వరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగే పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి పరిష్కార మార్గం చూపే విధంగా సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుండి వస్తున్నటువంటి అర్జీలు అందజేస్తే సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు దూరప్రాంతాలనుంచి వచ్చి అర్జీలు అందజేస్తున్నారన్నారు. వారి నమ్మకం వమ్ముకాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం అర్జీదారులకు కొన్నింటి సమస్యలను సత్వరమే పరిష్కారం మార్గం చూపి మరికొన్నిటిని తొందరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ , ఐ సి డి ఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి, హౌసింగ్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,రెవెన్యూ సిబ్బంది,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ నుంచి ముఖ్యమంత్రిగా ఎన్నికైన వారు సీమ ప్రాంతంకు చేసిన అభివృద్ధి ఏమిటి

### – రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి. రమణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి తో పాటు పాలించిన వారు పాలిస్తున్న వారు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారైనా రాయలసీమ జిల్లాలలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు పూర్తి చేసి రాయల సీమ ప్రాంతాన్ని ఎంత అభివృద్ధి చేశారని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. సోమవారం దువ్వూరు పట్టణంలో రైతు సేవా సమితి నాయకులతో కలిసి రమణ మాట్లాడుతూ రాయలసీమలో ఉన్న ప్రతి జిల్లాలో ఉన్న పాల,పాడి పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ చక్కెర, దాన పరిశ్రమలు ఏ జిల్లాలో అక్కడ మూతపడిన ఏ జిల్లాలో కూడా నూతనంగా ఏ ముఖ్యమంత్రి పరిశ్రమలు తెరువ లేదు అలాగే నూతన తాగు,సాగునీటి ప్రాజెక్టులు ప్రజలకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు అందే విధంగా అందించలేదు అంతో ఇంతో రాయలసీమ ప్రజలకు తెలుగు గంగ వంటి సాగునీటి ప్రాజె క్టును ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు, అటు తర్వాత బ్రతికుండగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 80 శాతం ప్రజలకు అందుబాటులోకి తెస్తే 20 సంవత్సరాల నుండి ఎస్ ఆర్ 1,ఎస్ ఆర్ 2, బ్రహ్మం సాగర్ వంటి ప్రాజెక్టులకు ప్రతి సంవత్సరం నీరు వస్తున్న ఆయకట్టు ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా నీరు పూర్తి అయకట్టు రైతుకు అందించేందుకు ప్రయత్నం చేయడం లేదు కేవలం ఆ ప్రాజెక్టుల పరిధిలోని చెరువులకు అది కూడా శాశ్వత జీవోల ద్వారా నీరు విడుదల చేయకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెరువులకు నీరు విడుదల చేసేది మీడియా ప్రచారం చేసుకుంటున్నారు, రాష్ట్రం విడి పోయినాక కూడా ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రస్తుత ముఖ్య మంత్రి, మాజీ ముఖ్య మంత్రి ఇద్దరు కూడా పాలిం చిన వాళ్ళు రాయల సీమ వాసు లైన ప్రస్తుత ముఖ్యమంత్రి ఏపీ అంటే రాజధాని అంటే అమ రావతి, ప్రాజెక్ట్ అంటే పోల వరం సాగునీటి ప్రాజెక్టు అనే విధా నంతో నిదు లన్నీ కూడా ఆ ప్రాంతానికి కేటాయిస్తా ఉంటే,



గత ముఖ్య మంత్రి విశాఖపట్నం ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ప్రయత్నం చేయడం జరిగింది. ఇప్పటికైనా రాయలసీమ ప్రాంతం ప్రజలు పార్టీలు రాజకీయాలకు అతీత ంగా రాయలసీమ ప్రాంత సమస్యలపై ఏకమై ఉద్యమించకపోతే రాయల సీమ ప్రాంత ప్రజలభవిష్యత్తు మరింత దారు ణంగా ఉంటుందని కావున రాయల సీమపై అవగాహన కలిగినప్రతి ఒక్కరూ తమ హక్కు కోసం ప్రశ్నించాల నిరమణ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు మాడిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అర్ధాకుల కృష్ణయ్య, కటార్ రాఘ వేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అంటే ఇంత కక్ష్య సాధింపు అవసరమా

## ఇంజనీరింగ్ విభాగం లో అసిస్టెంట్ ఇంజనీర్లు , మునిసిపల్ ఇంజనీర్ పోస్టులు ఖాళీ - మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన పనులు అక్కడే - మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్- కౌన్సిలర్లు ఆవేదన






**పులివెందుల మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని నెలలుగా ఇంజనీరింగ్ విభాగం లో అసిస్టెంట్ ఇంజనీర్లు , మునిసిపల్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,దీని వలన ప్రజలకు అత్యవసరమైన పనులు చివరకు మైనర్ పనులు కూడా చేయలేక, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని కుంటు పడిన ఇంజనీరింగ్ పనులను తిరిగి పునరుద్ధరించాలి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కౌన్సిలర్లు తదితరులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపాలిటీ కి సంబంధించి అత్యవసర విభాగాలైన వీధి దీపాలు, మురుగునీటి నిర్వహణ కార్యక్రమాలు కూడా చేయడానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు విడుదల కాలేదు అని పులివెందుల అంటే ఇంత కక్ష్య సాధింపు అవసరమా, మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే కదా ఉండేది అని,పులివెందుల పురపాలక కార్యాలయంలో ముఖ్యమైన విభా గాల్లో సిబ్బంది కొరత ఏర్పడి పనులు సరిగ్గా జరగడంలేదు. ఫలితంగా పట్టణ పరిధిలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, తాగు నీరు సరఫరా, వీధి దీపాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని పరిష్కరించడానికి నిధులు సిబ్బంది కొర తతో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏ అభి వృద్ధి పనులు జరగాలన్నా సాంకేతిక పరంగా ఇంజినీరింగ్ అధికారులు అవసరం. అనుమతుల కోసం ప్రజలు కార్యాలయానికి వెళ్తే సిబ్బంది కొరతతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పులి వెందుల పురపాలక కార్యాలయంలో ముగ్గురు ఏఈలు, ఒక డీఈ ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేకపోవడం విశేషం. అంతా బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో సచివా లయ వార్డు అమెనిటీస్ సెక్రటరీ లతో నెట్టుకొస్తున్నారు. పారిశుద్ధ్య అధికారి (శానిటరీ ఇన్స్పెక్టర్) కూడా లేకపోవడంతో పారిశుద్ధ్యం పడకేసి పట్టణం అధ్వానంగా తయారైంది. ఎప్పటికప్పుడు సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తుండగా పరిస్థితి అంతంత మాత్రంగా ఉండేది. అయితే ఆ అధికారి లేకపోవడంతో తాజాగా పట్టణ పరిసరాలు దుర్భరంగా ఉంటున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వస్తు న్నాయని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పులివెందుల మున్సిపాలిటీపై దృష్టి పెట్టి ఇంజనీరింగ్ విభాగాలకు అధికారులు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అంది ంచేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్స్ పార్నపల్లి కిషోర్ లక్ష్మీ భార్గవి పురు షో త్తం డేనియల్, ఖాదర్, రాజశేఖర్, ఇతర కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే పుట్టినరోజు వేడుకలు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అల్ షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలో అక్కడి విద్యార్థుల ద్వారా కేకును కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం పలు రకాల ఫలాలను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే పార్టీకి చిరస్మరణీయమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలు పార్టీకి మరి ఎంతో అవసరం అన్నారు. కేంద్రమంత్రిగా, రాజ్యసభ లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నో పదవులను ఆయన అలంకరించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోంద నడానికి నిదర్శనం మల్లికార్జున కరిగేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేయడమేనని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డైనమిక్ లీడర్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందు తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, రఫీ ఖాన్, పార్టీ నాయకులు హరిప్రసాద్, రహంతుల్లా, డిస్టిక్ క్రిస్టియన్ లీడర్ సంజయ్ కాంత రాజ్ భాష, ముబారక్, అల్ షిఫా డైరెక్టర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్):** విభిన్న ప్రతిభావంతులు (దివ్యాం గుల) విద్యార్థుల నుండి జాతీయ ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతోందని విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కడప జిల్లా సహాయ సంచా లకులు ఆర్ వి కృష్ణ కిశోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు.2025-26 విద్యా సంవ త్సరానికి గాను, జిల్లా లోని పాఠశాలలు కళాశాలలలో చదువుతున్న విభిన్న ప్రతిభావం తులైన (దివ్యాంగులు) విద్యార్థుల నుండి జాతీయ ప్రీ-మె ట్రిక్ (9వ, 10వ తరగతులు) పోస్ట్ మెట్రిక్ (ఇంటర్ అంతకుపైన చదివే విద్యార్థులు)ఉపకార వేతనాల దరఖాస్తులు ఆహ్వానించబడు తున్నాయి. అర్హత గల విద్యార్థులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు అర్హులైన విద్యార్థులు సంబంధిత దరఖాస్తు లను నిర్ణీత గడువులోగా దాఖలు చేయాలని కోరారు ప్రీ-మెట్రిక్ దరఖాస్తులకు చివరి తేదీ ఆగస్టు 31అన్నారు.పోస్ట్-మెట్రిక్ దరఖాస్తు లకు చివరి తేది అక్టోబర్ 31అ న్నారు.కావున, జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన (దివ్యాంగులు) విద్యార్థులు ఈ అవకాశాన్ని విని యోగించుకొని లబ్ది పొందగలరని తెలియజేశారు

# ఐ సి డి ఎస్ పి డి పై చర్యలు తీసుకోవాలి

## సిఐటియు డిమాండ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐ సి డి ఎస్ పిడి పై చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్, శ్రీమతి అతిథి సింగ్ గారికి వినతిపత్రం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ అందజేశారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బిల్డింగ్స్ దాదాపు 1059 ఉన్నాయని గుర్తు చేశారు. ఈ సెంటర్ల మెయింటెనెన్స్ కొరకు ఒక్కొక్క సెంటర్ కు 3000 ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. దాదాపు 31, 80,000 ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఒక్కొక్కటి చొప్పున స్టవ్వు ,మార్కర్, ,చేరు, చిన్న బోర్డు, చాప సప్లై ఏసీ 3000 రూపాయలు క్యాష్ రూపంలో వెనక్కి తీసుకోవడంలో అంతర్యం ఏమిటి అని తెలిపారు వీటి పైన విచారణ చేసి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు .రిమ్స్ నాయకులు పవను, సిఐటియు నాయకులు ఉదయ్ తదితరులు ఉన్నారు. అక్రమాలకు అవకాశం లేకుండా అర్హులైన హెల్పర్స్ కు టీచర్లగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.

# మైన డ్రైవింగ్, ట్రాఫిక్ పై అవగాహన

## ట్రాఫిక్ సిఐ డీకే జావిద్




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరంలోని దేవుని కడప రోడ్డులో ఉన్న ఆకాష్ జూనియర్ కాలేజ్ లో ట్రాఫిక్, రోడ్డు భద్రతపై విద్యార్థులకు సోమవారము అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ జావిద్ మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని అన్నారు, మైనర్లు ఎటువంటి పరిస్థితుల్లో 18 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ద్విచక్ర వాహనాలు నడపరాదని ట్రాఫిక్ రూల్స్ కు వ్యతిరేకంగా వాహనం నడిపే సమయంలో ఎక్కడైనా వాహనాల తనిఖీ చేసేటప్పుడు పట్టుబడితే వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష పడుతుందని వారికి అవగాహన కల్పించారు, మైనర్లు వారి బంగారు భవిష్యత్తును చేతులారా అంధకారం చేసుకోవద్దని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు,

# వెలుగు కార్యాలయంలో సిబ్బంది విధుల నిర్లక్ష్యం పై చర్యలు తీసుకొనే వారు లేరా ?



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో ప్రజా సంక్షేమం మహిళల అభివృద్ధి కోసం పనిచే స్తున్న మండల స్థాయి వెలుగు సిబ్బంది విది నిర్వహణలో అలస త్వం ప్రదర్శిస్తున్నారనే విమ ర్శలు వెల్లువెత్తాయి విధులకు హాజరు కావాల్సిన ఏ. పి. ఎం.మరియు సిబ్బంది అధికారులు విధులకు హాజరు కావడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది విధి నిర్వహణలో గత ప్రభుత్వం లో సిబ్బంది డ్వాక్రా సభ్యుల తొ పాటు కమిటి సభ్యులు ఏ విధంగా చూసినా సిబ్బంది సమయ పాలన పాటించక పోవడం కారణంగా గ్రామీణ ప్రాంతాలలో నుండి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి మండల కేంద్రము నందలి కార్యాలయానికి వచ్చిన సభ్యులకు కావలసిన సమాచారం ఏ సమయం లోనైనా ఉన్న సిబ్బంది తమకు కావలసిన సమా చారం ఇవ్వటం కానీ, చెప్పేవారే లేరన్న పరిస్థితి ఏర్పడిందని గ్రామ స్థాయి లో డ్వాక్రా సభ్యులు తమ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండల ప్రజలు, వెలుగు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెలుగు పథకంలో మహిళల అభివృద్ధి అటువంచి కార్యాలయం నందు,ప్రజల కోసం పనిచేస్తున్న సిబ్బంది,మండల అధికారి ఏపిఎంవారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే ఆఫీసుకు వస్తారు వారి దగ్గర పని చేసే కిందిస్థాయి సి బ్బంది వా రిష్టం ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో,ప్రజలకు సేవలు అ ందించే వారికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విధులు నిర్వహించే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని సిబ్బంది విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# బస్సు నుండి అదుపుతప్పి జారిపడ్డ వ్యక్తికి గాయాలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** బద్వేల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెల్లూరు జిల్లా సీతారా మపురం నుండి పోరుమామిళ్ళకు వస్తుండగా నారాయణమ్మపేట వద్ద ఎర్ర పాలెం రోశయ్య (60 సం"లు) బస్సు ఎక్కడ జరిగింది. అవసర నిమిత్తం పోరు మాములకు వస్తుండగా మార్గ మధ్యంలో బస్సులో నుండి రోశయ్య అదు పు తప్పి కింద పడినట్లు సమాచారం. అతనిని 108 వాహనం ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వా సుపత్రికి తరలించడం జరిగింది. వైద్యులు అతనికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్ కు తరలించడం జరిగింది.

## బద్వేల్ మున్సిపాలిటీ 5వ వార్డులోసుపరిపాలన తొలిడుగు కార్యక్రమం..!



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ 5వ వార్డులోసుపరిపాలన తొలిడుగు కార్యక్రమం నిర్వహించారు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన సందర్భముగా రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ రితీష్ రెడ్డి సూచనల మేరకు సోమవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని5 వ వార్డ్ లో సుపరిపాలన తొలిడుగు కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ లో భాగంగా సంక్షేమపథకాలు వార్డులోని ప్రజలందరికి అందుతు న్నాయా లేదా అని డోర్ టు డోర్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటా తిరిగి పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చిన వెంటనే అధికారులకు తెలిపి ఈ సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోటీడీపీ నాయకులు జెట్టిబోయిన సింగరయ్య తెలుగు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జాన్సీ, సింగసాని రమణయ్య తెలుగు యువత నాయకులు గనుమంతు రాజేష్ కొంకుల రవి, ప్రశాంత్, చిన్నా, వెంకటసుబ్బయ్య, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ఆషాడ మాసంలో ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చిన దుర్గాదేవి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వెలిసిన శ్రీ దుర్గా దేవి దేవస్థానంలో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ దుర్గా దేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు పురోహితులు ప్రదీప్ కుమార్ ఆధ్వ ర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం దుర్గాదేవి అమ్మవారి ని ప్రత్యే కంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగిం చారు .ఆషాడ మాసంలో అమ్మ వారిని దర్శిం చుకుని పూజా కార్యక్రమాలు నిర్మిం చేందుకు మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్ర మాలు అనంతరం అమ్మ వారికి కాయా కర్పూరం అందజేసి న అనం తరం పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### - వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం అవుతుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు జిల్లా వ్యవసాయ శాఖ వారిచే "పచ్చిరొట్ట ఎరువు తో మట్టికి జీవం" నకు సంబంధించిన గోడ పత్రికల ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ...** పచ్చిరొట్ట ఎరువుతో మట్టికి జీవం అని,పచ్చి రొట్టె ఎరువు మట్టి యొక్క నీటి నిలుపుదల సామర్థ్యాన్ని పెంచుతుందని,మొక్కలు వేగంగా పెరగడం వలన కలుపు మొక్కలు పెరుగు దల ను అరికడతాయని తెలిపారు. మొక్కలకు అవసరమైన నత్రజని భాస్వరం పొటాషియం అండ్ పోషకాలను నేలకు అందించడంలో పచ్చిరొట్ట ఉపయోగపడుతుందన్నారు. ఈ గోడ పత్రికల



ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు,జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నేల సారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం, ఆరోగ్యకరమైన నేల, నేలలో పోషకాల వృధా తగ్గింపు, సాగు ఖర్చులు తగ్గిస్తుంది, 25 శాతం ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తాయి.మీరు జీవన ఎరువులు వినియోగిస్తే 10 శాతం ఎరువులు ఆదా చేయవచ్చు.

## ఏటూరు కాల్వకు నీరు విడుదల



**మైదుకూరు మేజర్‌న్యూస్:** కడప - కర్నూల్ కాల్వకు అనుసంధానమైనా ఏటూరు కాలువకు సోమవారం మైదుకూరు కేసీ కెనాల్ డిఈ పుల్లయ్య, ఏఈ గురుమోహన్ రెడ్డి, కొండపేటకాల్వ ఏఈ సుబ్బారాయుడు యాదవ్ మరియు కాల్వకు సంబంధించినటువంటి టీసీలు మరియు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురువి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సత్యవేమారెడ్డి, మరియు చంద్ర ఓబుల్ రెడ్డి సోమవారం నీటిని విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లింగందిన్నే చిన్న గోపాల్ రెడ్డి, చాపాడు మాజీ మండల అధ్యక్షులు యాపర్ల వెంకటసుబ్బారెడ్డి, బద్రిపల్లి సర్పంచ్ భర్త పెరుగు నారాయణ, మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురం నందు సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపు మేరకు తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నియోజకవర్గ పరిధిలోని శ్రీనివాసపురం 13,14 వార్డులలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, కాలనీలో సమస్యలు ఏవైనా ఉంటే తెలియజేయాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లెల భాస్కర్ రెడ్డి, కుళ్లాయిరెడ్డి, కుళ్ళశ్రీనూ, గంగా సుదాకర్ యాదవ్, ఓబులేసు, పుల్లయ్య, గురు, రమేష్, నాగరాజు ఆచారి,రాఘువ, అంగడి శ్రీను, వెంకటసుబ్బయ్య, మిలిటరీ చంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం పాలనలో తొలి అడుగు

### ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు మంచి పాలన అందిస్తుందని రాజుపాళెం మాజీ సర్పంచ్ బూతురు వెంకట కృష్ణారెడ్డి అన్నారు సోమవారం 15వ బూత్ ఇంచార్జి సాన శ్రీనివాసులరెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెద్ద మొత్తంలో పింఛన్ల నగదు కార్యక్రమం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా అన్నదాత సుఖీభవ తల్లికి వందనం పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో జంగా గోవిందరెడ్డి నంద్యాల రమణారెడ్డి సన వెంకటేశ్వర



రెడ్డి సన్న వాళ్ళ గంగయ్య తదితరులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# మోసపూరిత ప్రకటనలను నమ్మకండి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ఇటీవలి కాలంలో కొందరు దళారులు మూడు చక్రల స్కూటర్లు తక్షణం అందిస్తామని హామీ ఇచ్చి, ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతు లు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అన్నమయ్య జిల్లా అధికారి కృష్ణ కిషోర్ తమ దృష్టికి వచ్చింది పేర్కొన్నారు, అటువంటి ప్రకటనల్లో ఎటువంటి నిజం లేదని. ప్రజలు వదంతులను నమ్మ కుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త ఉండాలని కోరారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మూడు చక్రల స్కూటర్ల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ఆదేశాలు గానీ, బడ్జెట్ కేటాయింపులు గానీ జారీ చేయలేదన్నారు, ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన వెలువడిన త ర్వాతే దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు, మరియు కేటాయింపులు పూర్తిగా పార దర్శ కంగా ఉంటాయని తెలిపారు, ఈ విషయమై పూర్తి సమాచారం పత్రికా ప్రకటనల ద్వారా ప్రకటించబడుతుంది. ఈ రకమైన మోసపూరిత ప్రకట నల కు, మా కార్యాలయానికి ఎటువంటి సంబంధం ఉండదన్నారు ఏ వైనా మోస పూరిత ప్రకటనలు ప్రజల దృష్టికి వస్తే తమ కార్యాలయానికి తెల పాలన్నారు అలాంటి వాటిపై విచారించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు

## రోడ్లు, కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజవర్గ పరిధిలోని విరాట్ నగర్ నందు రోడ్లు బాగలేక ప్రజలు వాహన రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని సోమవారం స్థానిక ప్రదేశాలకు అధికారులతో కలసి వెళ్లిన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య రోడ్లు, డ్రైనేజి కాలువలను పరిశీలించారు. పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణ, ఆర్.డబ్ల్యూ.ఎస్. అసిస్టెంట్ ఇంజనీరు భరత్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, కుళాయిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, డి.పుల్లయ్య, డీలర్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానం అని గుర్తించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి తల్లిదండ్రులు ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానం అని గుర్తించాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ సాగరకుమారి తెలిపారు. సోమవారం పిపి యూనిట్, జిల్లా ఆసుపత్రి నందు జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో జరిగిన అబార్షన్ లను ఆడిట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అవసరం లేకున్నా అబార్షన్ లు చేయించుకొంటున్నారని ఇందుకు కారణం ఆడపిల్ల పుడుతుందని, మొదటి లేదా రెండవ కాన్పు నందు ఆడపిల్లలు పుట్టినవారు ఈ అబార్షన్ చేయించుకొంటున్నారని, ఆడిట్ చేసి ఎక్కడ అబార్షన్ లు చేయుంచుకొంటున్నారో విచారించి సంబంధిందించిన ప్రైవేట్ ఆసుపత్రు లపైన చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని, తల్లి ఒకసారి అబార్షన్ చేయుంచుకోవడం వలన మరల గర్భం ధరించే అవకాశాలు తగ్గుతాయని, అలాగే తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానం అని గుర్తించి వారి ఎదుగుదల పాటు పడాలని వివరి ంచారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,సూపర్ వైజర్లు, ఏ యన్ ఎం మరియు ఆశలు పాల్గొన్నారు.

## నేత్రాల సంరక్షణ పై దృష్టి సారించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ నేత్రాల సంరక్షణ పై దృష్టి సారించాలని ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.జే. రఘురామిరెడ్డి తెలిపారు. సోమవారం కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో కల్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.జే. రఘురామిరెడ్డి 133 మందికి కంటి పరీక్షలు చేయగా 5 మందికి దృష్టిదోషం ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. వీరందరికి ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఉచితంగా ప్రభుత్వం ద్వారా కంటిఅద్దాలు ఇస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3%, పట్టణ ప్రాంతాల్లో 8 నుండి 10 శాతం స్కూల్ పిల్లలలో దృష్టి లోపం ఉంటుందని తెలుపుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటు ఎప్పటి కప్పుడు కంటి పరీక్షలు చేసుకుంటూ కళ్లను సంరక్షించు కోవాలని పిల్లలు అందరికి అవగాహన కల్పించారు. అలాగే ఈ నెల నుండి కళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని, కావున తగిన జాగ్రత్తలు తీసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమన్, స్కూల్ హెడ్ మాస్టర్, వేలంగి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు శోభారాణి, ఇందిరమ్మ, ఆశా, రాణి పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న యాప్ లను తొలగించాలి...!

## సిఐటియు డిమాండ్




**బద్వేల్ మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న యాప్ లను తొలగించాలనీ సిఐటియు డిమాండ్ చేస్తున్నదని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్లను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకుగురి చేస్తున్న యాప్ లను ఉపసంహరించుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ఏ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి డి పి ఓ) వారి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ శ్రీదేవి మేడం గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడి కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ల ద్వారా అప్లోడ్ చేయాలని వేధించడం సరికాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక ధరల బారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం మాత్రం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలల తరబడి చెల్లించకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయల పైబడి అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు, లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని, ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు చిరునామాగా మారిన యాప్ లను రద్దుచేసి, ఒక యాప్ ద్వారా మాత్రమే విధులు నిర్వహించేలా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలతో పాటు లబ్ధిదారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, కో కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె. సుభాషిని, ప్రాజెక్టు నాయకురాలు జయప్రద, లక్ష్మీనరసమ్మ,కె.వి సుభాషిణి, సుజాత, అమ్మణ్ణి, ప్రవీణ, నాగకుమారి, సుధా,ప్రభావతి, సీయోను కుమారి తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాలు తనిఖీ ట్రాఫిక్ సిఐ హాజీవల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో పూలంగళ్ళ సర్కిల్ నందు వాహనాలను పులివె ందుల ట్రాఫిక్ సిఐ హజ్ వల్లి మరియూ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మరియు కానిస్టేబుల్ మున్వర్ భాషా.లైసెన్స్ లేని వారికి త్రిబల్ రైడింగ్ చేస్తున్న వారికి జరిమానా విదించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు వాహనానికి సంబంధించిన రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని, సూచిస్తూ రికార్డులు లేనివారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్కు ఆదాయమే తప్ప ప్రజల ప్రాణాలు లెక్కలేదు

#### చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కడప నగరం వన్ టౌన్ సర్కిల్ విజయ హెూటల్ దగ్గర ఉన్న ప్రభుత్వం స్థలంలో అక్రమంగా ప్రవేట్ వ్యక్తులు పాన్ బిడా తదితర వ్యాపారులు చేస్తున్న వారిపై అధి కారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా మన్మందిర్ షాప్ ఎదురుగా ఉన్న పాన్ బిడా వద్ద పెద్ద ట్రాన్స్ఫారం ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు వాపోయారు. పాన్ బిడా నిర్వాహకులకు ఆదాయం వస్తుంది కాబట్టి, కార్పొరేషన్ అధికారులకు కూడా ఆదాయమే మార్గంగా వ్యవహరిస్తూ, అలాగే ట్రాన్స్ఫారం దగ్గర ప్రజలు నిత్యము పాన్ బిడాల కోసం వస్తూ పోతూ ఉంటారు. అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మా కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక ట్రాన్స్ఫారం చుట్టూ 20 అడుగులు రక్షణ కూడా నిర్మించాలని కానీ విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అక్కడ దగ్గర్లోనే వైవి స్ట్రీట్ బీకేం స్టిట్వంటి వ్యాపార సముదాయాలు ఉన్న నేపథ్యంలో నిత్యము రద్దీగా పిల్లలు పెద్దలు మహిళలు సంతరిస్తూ ఉంటారు. పాన్ బిడ వద్దా ఆకతాయిలు వస్తుపోతూ మహిళలను కించపరిచే విధంగా వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ట్రాన్స్ఫర్ వద్ద కంచ ఏర్పాటు చేస, పాన్ బిడా సెంటర్ వద్దనే వెహికల్ అడ్డంపెతడం తో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తుంది. ట్రాఫిక్ ను నియం త్రించాలని అలాగే పాన్ బిడా మరోచోటికి మార్పు చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు కార్పొరేషన్ అధికారులు ఇప్పటికైనా మాన వత్వంతో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పాస్టర్లకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి

### ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** నగరంలోని అశోక్ నగర్ క్రైస్ట్ ప్రేయర్ చర్చిలో సోమవారం ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని టిడిపి ఐటీ మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం క్రైస్తవ పాస్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పాస్టర్లకు క్రైస్తవ సంక్షేమ పథకాలు పొందుపరిచారన్నారు. ఇప్పటికి సంవత్సరం కావస్తున్న హామీలు అమలకు నోచుకోక పెండింగ్ లో ఉన్నాయన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా నూతన చర్చిల నిర్మాణమునకు ఆర్థిక సహాయం, కమ్యూనిటీ హాల్స్, క్రిస్టియన్ బోర్డు ఏర్పాటు, పాస్టర్లకు ఐడీ కార్డ్స్, స్మశాన వాటిక, థియోలాజికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాస్టర్స్ గౌరవేతనం కొనసాగింపు, ఆరోగ్య భీమా, అలాగే మూడో విడత పాస్టర్స్ హానరోరి యం నోటిఫికేషన్ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈనెల 29 వ తేదీన ఏలూరులో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సమావేశం ఉన్నదన్నారు దీనిని ఇప్పుడు ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ గా జాతీయ స్థాయిలో ఉండునట్లు ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏపీపీఎఫ్ కమిటీ నాయకులు, పాస్టర్లు ఈ సమావేశానికి భారీ స్థాయిలో హాజరవుతారని తెలిపారు. కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీపీఎఫ్ క్రైస్తవ పాస్టర్లు, నాయకులు ఈ సమావేశానికి హాజరు కావాలని స్టేట్ కమిటీ జనరల్ సెక్రెటరీ జీవన్ కుమార్ పిలుపునిచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎఫ్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు బిషప్ శా మ్యూల్ బాబు, గౌరవ సలహాదారులు బిషప్ దేవన్న, ఉపాధ్యక్షులు. బోనం ప్రభు దాస్, సంగటి జోసెఫ్, ఎద్దుల కుమార్, మల్లెం విజయ శేఖర్, కో ఆర్డినేటర్ బ్రదర్ అరుణ్ కుమార్, ట్రెజరర్ సుభాకర్, పాస్టర్ కే దానం బాబు, చార్లెస్ విజయ్ కుమార్, రమేష్ బాబు, కె డేవిడ్ రాజు,బ్రదర్ సం దీప్ రాజు, కస్తూరి సుధాకర్, బ్రదర్ జాన్సన్, బ్రదర్ రాజన్న, బ్రదర్ ప్రభా కర్, పాస్టర్ జాన్ తిమోతి ఏపీపీఎఫ్ ఉమెన్ కమిటీ సిస్టర్ హెప్సిబా పాల్గొన్నారు